మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి

మంగళవారం 2 ఏప్రిల్ 2024 పేజీలు 8

## ప్లాట్ల రాళ్ళను తొలగించిన మున్సిపల్ అధికారులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణం లోని కుర్మిద్ద రోడ్డులో గల ఈద్గ వెనకాల సర్వేనెంబర్ 736/ఏ, 736/4 లో ఆరు ఎకరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్ అక్రమ వెంచర్ అని తెలిసి సోమవారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్, టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్‌లతో కలిసి డోజర్ సహాయంతో ప్లాట్ల రాళ్ళను తొలగించారు. అదేవిధంగా సర్వేనెంబర్ 54/ఏ అఖిలా బేగం వెంచర్ లో జిపికి ఇవ్వాల్సిన 1400 వందల గజాలకు సంబంధించిన హద్దు రాళ్లను గుర్తించడం జరిగిందని, అందులో ఉన్న ప్లాట్ల రాళ్లను తొలగించి స్వాధీన పరుచుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి విజయ్ కుమార్ తెలిపారు, కల్వకుర్తి పట్టణంలోని అన్ని వెంచర్ల లేఔట్లను పరిశీలిస్తున్నట్లు విజయకుమార్ వెల్లడించారు, అక్రమ వెంచర్లు అని తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు, ఆయన వెంట టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్లు శ్రీధర్ రావు, శ్రీకాంత్, రామ్ సాగర్, యాదగిరి, సురేష్ తదితరులు ఉన్నారు.

### ప్రజలను నమ్మించి మోసం చేయడం

# కాంగ్రెస్‌కు అలవాటే



- అభివృద్ధి జరగాలంటే అరుణమ్మ గెలవాలి
- నన్ను గెలిపించండి కురుమూర్తి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా
- బిజెపి జాతీయ అధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ

**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** నన్ను గెలిపించండి కురుమూర్తి క్షేత్రాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా అని బిజెపి జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు సోమవారం చిన్న చింతకుంట మండల కేంద్రంలో సిసికుంట. కౌకుంట్ల .దేవరకద్ర మండలాల ముఖ్యకార్యకర్తల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి బిజెపి జాతీయ అధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఈసందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షురాలు అరుణమ్మ మాట్లాడుతూ దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం బిజెపినీ, మోదిని గెలిపించండి అని అన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే మనపై మనం వేటు వేసుకున్నట్లే అని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు 17 సీట్లు గెలిచేది లేదు, 6 గ్యారంటీలు అమలు చేసేది లేదు. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ అమలు చేయలేదని ప్రజలను నమ్మించి మోసం చేయడం కాంగ్రెస్ అలవాటే అని అన్నారు గతంలో కేసీఆర్ మోసం చేసినట్లే కాంగ్రెస్ ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త మా బలమని క్షేత్రస్థాయిలో మీరంతా కష్టపడితే వచ్చే ఐదేళ్లలో అంతా బాగుంటామని అన్నారు. నిరుపేదలకు బియ్యం మరో ఐదేళు ఇవ్వబోతున్నామని, ముద్ర లోన్స్ ఆయుష్మాన్ భారత్, సీసీరోడ్స్ పంచాయతీల అభివృద్ధి, అంగన్వాడీలలో పౌష్టికారం రైతులకు, పెట్టుబడి సాయం మహిళలకు ఉజ్వల గ్యాస్ కనెక్షన్ విశ్వకర్మ పేరుతో కులవృత్తుల కోసం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. దేశం కోసం మోదీ పాలమూరు కోసం

మిగతా 2లో

# గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- బూత్ స్థాయిలో బిఎల్ఏలు చాలా కీలకం
- బిఎల్ఏల కృషి ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా బూత్ స్థాయి బిఎల్ఏలు మరింత కీలకంగా పని చేయవలసిన అవసరం ఉంది
- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం కృషి చేయాలి : మంత్రి జూపల్లి కృష్ణారావూ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని బిఎల్ఏ ల కృషి ఫలితంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిం దని బిఎల్ఏలు మరింత కీలకంగా పని చేయాల్సిన అవసరం ఉందని ఎక్సైజ్‌శాఖ మంత్రిఎన్నికల ఇంచార్జ్ జూపల్లి కృష్ణారావు అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని చంద్రారెడ్డి గార్డెన్స్‌లో సోమవారం డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన అచ్చంపేట, కల్వకుర్తి, నియోజకవర్గాల బూతు స్థాయి బిఎల్ఎల శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు జిల్లాలోని ప్రతి గ్రామానికి బిఎల్ఏలు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఐదు గ్యారెంటీలను మరియు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగాలని అన్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే

మిగతా 2లో

# పంటలెండి రైతులు అరిఘోస పడుతున్నారు

- ప్రతి ఎకరానికి రూ.20వేలు రైతులకు నష్టపరిహారం చెల్లించాలి
- నీళ్లు, కరెంటు లేక ఎండిపోయిన వరి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించడానికి ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వెళ్లి రైతుల పంట పొలాలను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రైతులకు సరైన నీళ్లు కరెంటు లేక అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు ఆత్మహత్యలను పురుగుల మందు తాగి మరణించేవారన్నారు. మరి కొంత మంది ఇతర ప్రాంతాలకు వలసలుగా వెళ్లేవారు రైతుల కష్టాలను చూసిన నాయకుడు కేసీఆర్ రైతుల కోసం తెలంగాణ రాష్ట్రానికి సాధించుకొని రైతులు అభివృద్ధి చెందారన్నారు. కొట్లాడి సాధించుకొని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో పదేళ్లపాటు కెసిఆర్ పాలనలో మొదట వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో అబద్దపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే కరువు వచ్చిందని, కరెంట్ కష్టాలు

మిగతా 2లో

# ఎమ్మెల్యే గారు.. కలెక్టర్ సారు..

- పెద్దమందడి కేజీబీవీ వైపు చూడండి
- నాణ్యత లేని గుడ్లు, శుభ్రత లేని కూరగాయలు
- చాలీ చాలని కూరలు, ఒక్కసారి వడ్డిస్తే మళ్లీ అడగొద్దు?
- ఏళ్ల తరబడి గాడిలో పడని పర్యవేక్షణ
- మార్కెట్లో తక్కువ ధర ఉన్న కూరగాయలు, నాణ్యత లేని సరుకులు సరఫరా చేస్తున్న వైనం
- విద్యార్థుల ఆరోగ్యంపై పట్టింపేది
- ఏడాదిన్నరగా ఖాళీగా ఉన్నఏఎన్ఎం, అకౌంటెంట్ పోస్టులు





**పెద్దమందడి, మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా లోని అమరచింత కేజీబీ వీలో గత కొన్ని నెలల క్రితం ఫుడ్ ఫాయిజన్ అయి దాదాపు 25 మంది విద్యార్థినిలు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటనలో అప్పటి ఎమ్మెల్యే పాఠశాలను సందర్శించి, సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రశ్నించారు. జిల్లాలో ఇది ఒక ఉదాహరణ మాత్రమే. వెలుగు

మిగతా 2లో

## జూన్ 2 న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ : రిటర్నింగ్ అధికారి జి. రవి నాయక్

**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** నేడు జరుగనున్న మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గ శాసన మండలి ఉప ఎన్నిక కౌంటింగ్ ను జూన్ 2 తేదీ కి వాయిదా వేస్తూ, జూన్ 5 వ తేదీ లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు సోమవారం నోటిఫి కేషన్ జారీ చేసినట్లు, రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ మార్చి 16 న ప్రకటించి నందున అదే రోజు నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు లోకి వచ్చినట్లు,ఎం.ఎల్.సి ఉప ఎన్నిక కౌంటింగ్ పార్లమెంట్ ఎన్నికల పై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున కేంద్ర ఎన్నికల సంఘం ఉప ఎన్నిక కౌంటింగ్ జూన్ 2 వ తేదీకి వాయిదా వేస్తూ,ఎన్నికల ప్రక్రియ జూన్ 5 లోగా పూర్తి చేయాలని నోటిఫికేషన్ ఆయన ఈ ప్రకటన లో పేర్కొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
2 ఏప్రిల్ 2024

## ఎమ్మెల్యే గారు.. కలెక్టర్ సారు..

(మొదటిపేజీ తరువాయి)



చూసిన సమస్యలు కొన్ని అయితే వెలుగు చూడని సమస్యలు మరెన్నో.. ఇన్ని జరుగుతున్నా కేజీబీవీలో పని చేసే కొందరు ఎస్ఓలు, సిబ్బంది తమ నిర్లక్ష్యాన్ని వీడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సోమవారం పెద్దమందడి కేజీబీవీలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్నికూరగాయలను పరిశీలించగా నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపించింది. పదవ తరగతి విద్యార్థులు పరీక్షల అనంతరం ఇంటికి వెళ్లగా ఆరు నుండి 9వ తరగతి వరకు 150 మందికిపైగా విద్యార్థినిలు ఉన్నారు. వీరి కోసం మధ్యాహ్న భోజనంలో భాగంగా బీట్‌రూట్ కర్రీ, పప్పు, పచ్చిపులుసు, మజ్జిగ, గుడ్డు విద్యార్థినిలకు వడ్డించారు. విద్యార్థులకు వడ్డించిన గుడ్లలో కొన్ని నాణ్యత లేకుండా కనిపించగా, చివరి వరుసలో భోజనానికి వచ్చిన కొద్దిమంది విద్యార్థినిలకు గుడ్డు దొరకలేదు. ఇదిలా ఉంటే బీట్ రూట్, పప్పు, కూరలు ఒకసారి వడ్డించగా తిరిగి మళ్లీ కూరల కోసం వస్తే వారికి పచ్చి పులుసుతో సరిపెట్టడం కనిపించింది. ఇక కూరగాయలు, నిత్యవసర సరుకుల విషయానికి వస్తే నాణ్యత, శుభ్రత లేని వాటిని ఏజెన్సీలు సరఫరా చేస్తున్నాయని తెలుస్తుంది. వారితో నాణ్యత కలిగిన కూరగాయలను సరుకులను పరిశీలించి తీసుకోవాలసి ఉండగా అలాంటి చర్యలు ఏమీ కనిపించడం లేదనే విమర్శలు ఉన్నాయి. సోమవారం కూరగాయల సరఫరాలో కేవలం నాణ్యత లేని పచ్చి మిరపకాయలు, సోరకాయలు, క్యాబేజీ కిలో, రెండు కిలోల లోపు ఉల్లిపాయలు మాత్రమే కనిపించాయి. చాలా సంవత్సరాలుగా ఇక్కడ పర్యవేక్షణ వ్యవహారం గాడిలో పడడం లేదని విమర్శలు ఉన్నాయి. గత ఏడాదిన్నరగా పాఠశాలలో ఏఎన్ఎం పోస్టు , కొన్ని నెలల నుండి అకౌంటెంట్ పోస్టు కూడా ఖాళీగా ఉన్నాయి. దీంతో విద్యార్థినిలు అస్వస్థతకు గురైతే వైద్య పరమైన సహాయం అందడం లేదు. భోజనాలు వడ్డించే సమయంలో సిబ్బంది కనీసం పర్యవేక్షణ కూడా బయటికి రాకుండా స్టాఫ్ రూమ్‌లో ఉండిపోవడం విశేషం. పెద్దమందడి మండలం నుండి వనపర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థినిలకు వచ్చే ఏడాది నుండైనా మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని విద్యార్థినులు కోరుతున్నారు. ఇదిలా ఉంటే జీసీడీవో శుభలక్ష్మి మాట్లాడుతూ రెగ్యులర్‌గా కేజీబీవీని తనిఖీ చేస్తున్నామని కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు ఆమె తెలిపారు. ఎస్ఓ మాట్లాడుతూ రోజు తప్పించి రోజు కూరగాయలు తెప్పించుకుంటున్నామన్నారు.

## కాంగ్రెస్‌కు అలవాటే

(మొదటిపేజీ తరువాయి)

అరుణమ్మను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి పెద్ద పెద్ద ఫ్లెక్సీలు వేయిస్తున్నాడు కానీ అందులో వాళ్ళ ప్రధాని ఎవరో చెప్పడం లేదు, కనీసం రాహుల్ గాంధీ, వాళ్ళ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ఫోటో ఫ్లెక్సీలలో పెట్టుకోవడం వారికి లేదంటే ప్రజల ఆలోచించుకోవాలని అన్నారు. ఈ జిల్లా వాళ్లు సీఎం బొమ్మ ను చూసి ఓటేస్తారని అనుకుంటున్నారేమో అని అన్నారు. మనకు శ్రీరాముని అక్షంతలు పంపి మన రాముని మళ్ళీ గుళ్లో ప్రతిష్టించిన మోదిని మనమంతా ఆశీర్వదించాలని సూచించారు. సర్జికల్ స్ట్రైక్‌తో ఈ దేశం వైపు చూసే ఉగ్రవాదులకు వణుకు పుట్టేలా చేసిన ఏకైక ప్రధానమంత్రి మోడీ. కావున దేవరకద్ర ప్రజలు జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమహబూబ్ నగర్ పార్లమెంటు కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి,మహబూబ్ నగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య, బిజెపి సీనియర్ నాయకులు యజ్ఞ భూపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు ఎగ్గని నరసింహులు, సుదర్శన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్త కాపు నారాయణరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుర్వ రమేష్, నంబిరాజు, వివిధ మండలాల బిజెపి మండల అధ్యక్షులు, దశరథ, కృష్ణంరాజు, రవీందర్ రెడ్డి బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ జగదీశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందా జగన్నాథం మాజీ మంత్రివర్యులు, మరియు కల్వకుర్తి, అచ్చంపేట నియోజకవర్గాల బూతు స్థాయి బిఎల్ఎలు మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, జిల్లా రాష్ట్రస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపిటిసి యాదయ్య



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** నవాబ్ పేట మండల పరిధిలోని కూచూర్ గ్రామానికి చెందిన మాజీ యంపీటీసీ యాదయ్య ఆయన సతీమణి మౌనిక సీనియర్ కాంగ్రెస్ లీడర్ పెరుమాల్ల రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కూచూర్ కార్యకర్తల ఆమోదంతో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాణ్యం సురేష్ యాదయ్య తానం జనార్ధన్ ఆనోక్ శేఖర్ చెన్నయ్య దొడ్డిపల్లి లక్ష్మయ్య ఉన్నారు.

## పంటలెండి రైతులు అరిఘోస పడుతున్నారు

(మొదటిపేజీ తరువాయి)





ప్రారంభమయ్యాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తాన్న ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ అంటూ హామీ ఇచ్చిన కాంగ్రెస్ అన్నదాతలను పూర్తిగా ఆగం చేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎండిన పంటలకు ప్రతి ఎకరాకు రూ.20వేల నష్ట పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు పరిహారం ఇచ్చేవరకు ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉరుకుందు, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్ రావు, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు, రఘు వర్ధన్ రెడ్డి, వెంటన్న గౌడ్, యుగేందర్ గౌడ్, రాజేష్, చంద్రశేఖర్, కృష్ణ, గోపి గోకరయ్య, శేఖర్ , టీచర్ గోవిందు, రంగారెడ్డి, శేఖర్ నాయకులు కార్యకర్తలు, రైతులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**నారాయణపేట మేజర్‌న్యూస్:** నారాయణపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పి.ఏ.సి.ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కే%శీ%ద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం నారాయణపేట జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చెందిన రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చి ప్రభుత్వ%శీ% కల్పించిన మద్దతు ధరకు విక్రయించి లబ్ధి పొందాలని సూచించారు. 2023-24 యాసంగి సీజన్‌లో జిల్లాలో 1,35,000 మెట్రిక్ టన్నులధాన్యం దిగుబడి వస్తుందని జిల్లా వ్యవసాయశాఖ అంచనా వేసిందని అందుకు అనుగుణంగా వరిధాన్యం కొనేందుకు జిల్లాలో మొత్తం 123 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు సివిల్ సప్లై డీ.ఎస్.ఓ సుదర్శన్ తెలిపారు. ఏప్రిల్ మొదటి వారం లోపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అందులో భాగంగానే శనివారం పిఏసిఎస్ అధ్వర్యంలో సింగారం క్రాస్ రోడ్ వద్ద వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ ప్రారంభించారని ఆయన చెప్పారు. జిల్లాలోని మరికొన్ని ప్రాంతాలలో శనివారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు అయన తెలిపారు. కాగా ప్రస్తుతం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 ధరలు లభించే అవకాశం ఉందని డిఎస్ఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డీ.ఎం. దేవదాస్, సివిల్ సప్లై శాఖ అధికారులు, పిఏసి.ఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు వంద శాతం హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు



**మక్తల్, మేజర్‌న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని అనుగొండ ప్రాథమిక పాఠశాలలో 1'వ తరగతి నుండి 5'వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులలో గత మార్చి నెలలో వందకు, వందశాతం హాజరైన ఇరవై ఎనిమిది మంది విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. వెంకటేష్ ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు డి.వెంకటేష్ మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులు అంటే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకుని క్రమశిక్షణగా ఉండే వాళ్లనే ఉత్తమ విద్యార్థులుగా చెప్పవచ్చు అని అలాంటి విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి వారి తల్లిదండ్రులకు, వారి పుట్టిన గ్రామానికి మంచి పేరు తెచ్చిన వాళ్ళు అవుతారని అన్నారు. అందుకే అన్ని తరగతుల విద్యార్థిని, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు అయ్యి ప్రోత్సాహక బహుమతులకు అర్హతను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జే. ప్రేమ్ కుమార్ మరియు బి. టైటాస్ పాల్ లు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్‌పార్టీ మాత్రమే మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. జిల్లా కేంద్రంలో చనిపోతే పూడ్చేందుకు స్థలం లేదంటే తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే జిల్లా కేంద్రంలో నాలుగు ప్రాంతాలలో స్మశాన వాటికలకు స్థలం కేటాయించడంతో పాటు వసతులు కల్పించేందుకు నిధులు ఇచ్చినట్టు చెప్పారు. మసీదుల అభివృద్ధితో పాటు దర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. ముస్లింపిల్లలు చదువుకునేందుకు తెలంగాణలోనే అత్యధికంగా మైనారిటీ గురుకులాలు తీసుకురావడం తో పాటు సొంత పాఠశాల భవనల నిర్మాణం కోసం రూ.128 కోట్ల తీసుకువచ్చానని, భవనాల నిర్మాణం కొనసాగుతుందని తెలిపారు. రూ . కోటి తో హజ్ హౌస్ నిర్మాణం కొనసాగుతుందని చెప్పారు. అనంతరం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు హదీ నివాసంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాది అబ్దుల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ రెహమాన్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్ట రవికిషన్ రెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, తకీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి వడదెబ్బ తగలకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఎండవేడిని తట్టుకునేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయాలని. ఉపాధి హామీ సిబ్బందికి మహిళా సంఘాల సభ్యులకు సన్ స్ట్రోక్ పై అవగాహన కల్పించాలని వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. -జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్, పగటిపూట ఉష్ణోగ్రతలు పెరిగినందున వడదెబ్బ సుఖకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వడదెబ్బ ప్రభావాలపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, ఆర్.డబ్ల్యూ .ఎస్. ఇంజనీర్లు మండల ప్రత్యేక అధికారులు, డివిజనల్ పంచాయితి అధికారులు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, మాట్లాడారు. 05-లోపు పిల్లలు, 60 సంవత్స పెద్దలు, వృద్ధులు, ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు అన్నారు. ఉపాధి హామీ కూలీలు 12 గంటలలోపు పనులు పూర్తి చేసుకోవాలి ఏప్రిల్, మే వేసవి తీవ్రత ఎక్కువగావుంటుంది. 12 నుండి 4 గంటలవరకు బయట తిరగవద్దు బయటకు వెళ్ళేటప్పుడు గొడుగు, క్యాప్ వంటివి వినియోగించాలన్నారు. వాటర్ ఎక్కువగా తీసుకోవాలి, %ూ=ూ% పాకెట్స్ అందుబాటులోఉంచాలి. ఏపీఎం ,పి ఓ లకు ఫీల్డ్ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలి, పట్టణాలలో, గ్రామాలలో సన్ స్ట్రోక్ పై విస్తృత ప్రచారం చేయాలి. ఎవరైనా వడదెబ్బకి గురైతే వెంటనే వారిని అత్యవసరమైతే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి, %ూ౧+%, గ్రూపులకు అవగాహన కార్యక్రమాలు ఎర్పాటు చేయాలన్నారు. ఉపాధి కూలీలను ఉదయం 7 నుండి 11 గంటలవరకు పనికల్పించాలి. అంగన్వాడీ టీచర్స్‌కు సన్ స్ట్రోక్ పై అవగాహనా కల్పించాలి, 108 వాహనం అందుబాటులో ఉండాలి. %ూఎజ% , సబ్ సెంటర్ లలో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.

## రాబోయే పార్లమెంటు ఎన్నికలని విజయవంతం చేయండి : జిల్లా కలెక్టర్ కోయ హర్ష



**నారాయణపేట మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలకు అవగాహన కలిగి ఎన్నికలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో జిల్లా అధికారులతో కన్వెర్జెన్స్ మీటింగ్ పై సమీక్షా చేస్తూ ట్రైనింగ్ టూ ఎలక్షన్ స్టాఫ్, పిఓ, ఏపిఓలకు ఈనెల 2న %యాబౌజూ౫ా% ఎర్రగుట్ట యాదగిర్ రోడ్ నారాయణపేటలో నిర్వహించే శిక్షణకు అందరు హాజరు కావాలిఅని సూచించారు ఏపిక్ కార్డులు తీసుకోరావాలి అని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ లో %ూాూా% లు ఎపిక్ కార్డులు రేపు ఇవ్వాలని అన్నారు. ఫారం 12 పోస్టల్ బ్యాలెట్ కొరకు పూర్తిచేసి ఇవ్వాలని ఇతర ఎన్నికల సిబ్బంది ఉంటే వారు డ్యూటీలో ఉన్న వివరాలు అందజేయాలన్నారు.

## భ్రమరాంబ దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



**అచ్చంపేట అర్జున్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణం లోని భ్రమరాంబ దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవాలయ పాత కమిటీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది భ్రమరాంబ దేవాలయ నూతన అధ్యక్షులుగా పోకల శ్రీధర్. ప్రధాన కార్యదర్శిగా దమోజు సతీష్ కుమార్. కోశాధికారిగా కేతపల్లి వెంకటేష్ లను నియమిస్తూ కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు దేవాలయానికి సంబంధించిన కార్యకలాపాలను కమిటీ సభ్యుల ఆమోదంతో రానున్న రోజుల్లో పలు అభివృధి కార్యక్రమాలను చేపడుతామని అన్నారు.

## జీతం లేకున్నా ఇబ్బందులు తప్పవు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలో గల ఎస్సీ బాలుర వసతి గృహం నందు కోడెల సైదమ్మ అనే మహిళ గత రెండు సంవత్సరాలుగా తేదీ (01-03-2022) నుండి ఇప్పటివరకు రిత్విక్ మ్యాన్ పవర్ సప్లై ఏజెన్సీ ద్వారా వంట కూలిగా విధులు నిర్వహిస్తూ ఉన్న తనకు 24 నెలల గా రావలసిన జీవితంలో కేవలం 7 నెలల జీతం మాత్రమే చెల్లించారని మిగిలిన 17 నెలల జీతం ఇప్పటివరకు ఇవ్వకుండా హాస్టల్లో చాకిరి చేయించుకుంటున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. ఒక నిరుపేద కుటుంబంలో తన జీతంపైనే కుటుంబం ఆధారపడి ఉంది జీతం అందక కుటుంబం పోషణ ఇబ్బందికరంగా ఉందని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని. ఇప్పటికైనా అధికారులు స్పందించి తనకు జీతం చెల్లించి న్యాయం చేయాలని కోరుకుంటుంది.

## ఉద్యోగుల సేవలు గుర్తుండిపోతాయి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఉద్యోగులు నిబద్ధతతో ప్రజలకు అందించే సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అదనపు కలెక్టరు (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ అన్నారు. గద్వాల పుర కార్యాలయంలో రెవిన్యూ అధికారిగా పనిచేసే పదవి విరమణ పొందిన రాములును సోమవారం ఐడిఓసిలోని తన ఛాంబర్ లో సన్మానించారు. రాములు శేష జీవితం ఆయురారోగ్యాలతో, ఆనందంగా గడవాలని ఆకాంక్షించారు.

# వరి ధాన్యం నిబంధనల ప్రకారం తీసుకోవాలి

## - అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు





**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యంను నిబంధనల ప్రకారం తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) ముసిని వెంకటేశ్వర్లు అన్నారు. యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గద్వాలలోని ఐడిఓసి సమావేశ మందిరంలో సోమవారం వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యం తేమశాతం 17లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యాన్ని సేకరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 62 ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసారని, రైతులు సద్వినియోగం చేసుకునేలా సంబంధిత సిబ్బంది సహకరించాలన్నారు. రైతులు తమ పొలాల వద్ద ఆరబెట్టిన ధాన్యమును సంబంధిత ఏఈఓ లు పరిశీలించాక టోకెన్ (రసీదు) రాసి ఇవ్వాలన్నారు. ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి తూకం చేయించుకోవాలన్నారు. క్వింటాలుకు కనీస మద్దతు ధర గ్రేడ్ 'ఏ' రకం రూ.2203, సాధారణ రకానికి రూ.2183 చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లో తమ ధాన్యాన్ని ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి, ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చేలా చూడాలన్నారు. ధాన్యం తూకం వేసిన తర్వాత రైతులు కొనుగోలు రసీదు పొందాలన్నారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ నర్సింగ్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఎఓ, ఎఈ ఓ, కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన బలరామకృష్ణ రావు దంపతులని సన్మానించిన డీఈవో

### - సుదీర్ఘ మీవిద్య సేవలను మరువలేం : తోటి ఉపాధ్యాయులు



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు బలరామ కృష్ణారావు పదవివిరమణ కార్యక్రమానికి, ముఖ్యఅతిథులుగా డీఈవో గోవిందరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ప్రధానోపాధ్యాయుడు బలరామకృష్ణ రావు దంపతులను జిల్లా విద్యాశాఖ అధికారి, పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బలరామకృష్ణ రావు మాట్లాడుతూ నాసుధీర్గా 35 సంవత్సరాల విద్యాభ్యాసంలో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దానని, ఎన్నో పాఠశాలలో విద్యను అందించి విద్యార్థుల్లో చక్కటి నైపుణ్యం, క్రమశిక్షణ, చదువును చెప్పడానికి నాకు ఈ ఉపాధ్యాయ వృత్తి తోడ్పడిందని, నాకు ఈ ఉపాధ్యాయ ఉద్యోగం రావడం నా అదృష్టంగా భావిస్తున్నానని, ఎందరో విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దానని, ఇక రేపటినుండి ఈ పాఠశాలలకు నేను దూరమైతున్నానని ఆయన దుఃఖంతో తన సందేశాన్ని పంచుకున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆయనను ఓదారుస్తూ మీరు ఉన్నన్ని రోజులు ఈ విద్యా బంధం ఇలాగే ఉంటుందని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు బలరామకృష్ణ రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర, కౌకుంట్ల, చింతకుంట, మండలాల బిజెపి ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల ,దేవరకద్ర ,చింతకుంట, మండలాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్నగర్ లోక్ సభ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీకే అరుణ మరియు మహబూబ్నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్ కుమార్ రెడ్డి మరియు దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండా ప్రశాంత్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మహబూబ్నగర్ లోక్ సభ పరిధిలో లక్ష ఓట్ల మెజార్టీతో బిజెపిని గెలిపించి, నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని మహబూబ్నగర్ లోక్ సభ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీకే అరుణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ బిజెపి అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి షాద్నగర్ అసెంబ్లీ ఇన్చార్జ్ బాబయ్య బీజేపీ సీనియర్ నాయకులు యజ్ఞభూపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు యెగ్గని నర్సింలు, సుదర్శన్ రెడ్డి, కురువ రమేష్, నంబిరాజు, చింతకుంట బిజెపి మండల అధ్యక్షులు దశరథ, దేవరకద్ర మండల అధ్యక్షులు కృష్ణంరాజు, కౌకుంట్ల మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, బీజేవైఎం కౌకుంట్ల మండల అధ్యక్షులు గుమ్మడాల రాఘవేందర్ గౌడ్ మరియు వివిధ మండలాల ముఖ్య నాయకులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చాటిన విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు







**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల హైదరాబాద్ ,భారతీయ విద్యా భవన్ లో ఆదివారం రాత్రి జరిగిన ఈ-అభ్యాస్ 10 వ అవార్డుల ప్రధానోత్సవంలో గద్వాలలోని విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో జరిగిన మాథ్స్, సైన్స్ మరియు రీజనింగ్ ఒలంపియాడ్ పరీక్షల్లో తమ ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో ఒకటవ ,రెండవ మరియు మూడవ ర్యాంకులను వివిధ విభాగాలలో కైవసం చేసుకున్నారు. మొత్తం 8 మంది విద్యార్థులు ఈర్యాంకులను సాధించారు. ఇట్టి విద్యార్థులను ఇస్రో, బెంగళూరు చంద్రయాన్ 3 మరియు ఆదిత్య ఎల్ 1 మిషన్లలో భాగమైన సీనియర్ సైంటిస్టులు హరినాథ్ మరియు రవి కుమార్ లు పాల్గొని విద్యార్థులను మెమెంటులతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వం అక్షర కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ రత్నం సు లైఫ్ టైం అచీవ్ మెంట్ అవార్డు ఫర్ ది ఇయర్ 2024తో ఘనంగా సత్కరించారు. ఇంతటి ఈ ఘనవిజయాలకు కారణమైన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మరియు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్ తమ యొక్క అభినందనలను తెలియజేశారు.

## తాహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండలంలో తహసిల్దార్ కార్యాలయంలో కీబీ శేబీ కోట్ల మాసిరెడ్డి, కోట్ల వెంకట్ రెడ్డి, స్మారకార్థం వారి కుమారుడైన కోట్ల రవి ఆధ్వర్యంలో, రవి తల్లి కే.కృష్ణమ్మ మరియు తాసిల్దార్ ఎల్లయ్య చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోట్ల రవి మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చదివేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎల్లయ్య, వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి,పి ఎస్ సిఎస్ డైరెక్టర్ కృష్ణ గోపాల్ ,పుట్టపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు, రాజోలి మాజీ సర్పంచ్ రామకృష్ణ, శివకుమార్,పెద్దలు నరేందర్ రెడ్డి , కొండన్న, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ కళామంచ్ సింగిడి- 2024, పోస్టర్ ఆవిష్కరణ



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాలలో ఏబీవీపీ నాయకులు రాష్ట్రీయ కళామంచ్ సింగిడి-2024 పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. విద్యార్థి సాంస్కృతిక పోటీలను ఈ సంవత్సరం ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా ఏప్రిల్ 20,21 తేదీలలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి కళని ప్రపంచానికి పరిచయం చేసేందుకు రాష్ట్రీయ కళామంచ్ "సింగిడి"-2024 పేరుతో విద్యార్థుల ముందుకు తీసుక రావడం జరిగిందని ఏబీపీ నాయకులు పేర్కొన్నారు. విద్యార్థి కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో నగర మహిళా కన్వినర్ రమ్య, వనపర్తి జిల్లా కన్వినర్ జగదీష్, జిల్లా ఖేల్ కన్వినర్ కేదారనాథ్, ప్రత్యూష, అనూష,మీనాక్షి, భవాని, గాయత్రి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. సోమవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఆవరణలో ఉన్న చెత్త చెదారం ఉడిచి శుభ్రం చేశారు, కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వ్యర్థలను సేకరించడం జరిగింది, సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొనాలని స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రతివారంలో ఒకరోజు నిర్వహించాలన్నారు, కార్యక్రమంలో సేవా బృందం సభ్యులు చింటూ, గౌతమ్, హర్షిత్, హషు, చందు, సాయి, సిద్దు తదితరులు ఉన్నారు.

## యఫ్.యల్.యన్ అభ్యసన మదింపు



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని దాసర్ దొడ్డి పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ వారి అభ్యసన కరదీపికల ఆధారంగా 4, 5, 6, 7 వ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి, మెంటర్ ఆమని, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాంకిరణ్, మారుతి, వరణ్ కుమార్ ల సమక్షంలో ఎఫ్ఎల్ఎన్ అభ్యసన కరదీపికల అనుగుణంగా తెలుగు, ఆంగ్లం, గణిత అభ్యసన సామర్థ్యాలను మదింపు చేసి, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించడ జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు శిక్షణ ఫౌండేషన్ వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# గిరిజనుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలే

### - సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు, ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి
### - ఈనెల 3 నుంచి పార్లమెంట్ పరిధిలో ఆదివాసి కాంగ్రెస్ విజయయాత్ర
### - జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షుడు లింగంనాయక్



**పాలమూరు మేజర్ న్యూస్ :** దేశంలో గిరిజనుల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని సీడబ్ల్యూసీ ప్రత్యేక, ఆహ్వానితులు, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం అధ్యక్షులు లింగంనాయక్ అధ్యక్షతన ఎస్టీసెల్ పార్లమెంటరీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వంశీచంద్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులను ఎస్టీజాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించింది దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీయేనని గుర్తుచేశారు. గిరిజనుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు అన్ని విదాల కృషి చేశాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గిరిజనుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. రాంమందిర్ విగ్రహప్రతిష్టలో రాష్ట్రపతికి దూరం పెట్టారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గిరిజనులు బీజేపీకి తగిన బుద్ధిచెప్పాలి కోరారు. జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ అధ్యక్షులు లింగంనాయక్ మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి మహబూబ్నగర్ నియోజకవర్గంలో ఆదివాసి కాంగ్రెస్ విజయయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని 750 గిరిజన తండాల్లో ఎన్నికలు ముగిసే వరకు యాత్ర చేపడుతామని అన్నారు. యాత్రలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఆరోగ్యారెంటీ పథకాల్లో, ఇప్పటికే ఐదు పథకాలను అమలు చేస్తున్నామని, ఈ విషయాలను గిరిజనులకు వివరిస్తామని తెలిపారు. ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో 80 శాతం గిరిజనులు కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారని, ఎంపీ ఎన్నికల్లో 100 శాతం గిరిజనుల ఓట్లు కాంగ్రెస్ కు పడేలా వారిని చైతన్యం చేస్తామని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఆదివాసీ రాష్ట్ర కన్వీనర్లు గోపాల్ నాయక్, గంగ్యనాయక్ వైస్ చైర్మన్ శేఖర్ నాయక్, పట్టణ అధ్యక్షుడు రవినాయక్ మండల అధ్యక్షులు తులసిరాంనాయక్ తోపాటు పార్లమెంట్ పరిధిలోని మండలాల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన అదనపు కలెక్టర్



**భూత్పూర్ ,మేజర్ న్యూస్:** యాసంగి 2023-24 సీజన్‌కు సంబందించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎస్.మోహన్ రావు సోమవారం ప్రారంభించారు . భూత్పూర్ మండలం:లో మద్ది గట్ల గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి.ఏ.సి.ఎస్) ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలో యాసంగి సీజన్ సంబంధించి వరి కొనుగోలు కేంద్రాలకు 1,32,676 మెట్రిక్ టన్నులు వరి ధాన్యం వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. జిల్లాలో 190 వరి ధాన్యం కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు అందులో పి. ఏ.సి ఎస్ ద్వారా 87, ఐ.కె.పి ద్వారా 98 ,డి.సి.ఎం.ఎస్ ద్వారా 4, మెప్మా ద్వారా 1 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.సోమవారం జిల్లా వ్యాప్తంగా 60 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు, మిగతా కొనుగోలు కేంద్రాలు వరి కోతలు ననుసరించి షెడ్యూల్ ప్రకారం ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా త్రాగు నీరు,నీడ వసతి కల్పించేలా టెంట్,అన్ని మౌలిక సదుపాయాలు కల్పించినట్లు ఆయన తెలిపారు.రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాల ప్రకారం విక్రయించి గ్రేడ్ - ఏ ధాన్యం కు క్వింటాల్ కు 2203 రూ.లు,సాధారణ రకం కు 2183 రూ.లు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, జిల్లా సహకార అధికారిణి ఏ .పద్మ,పౌరసరఫరాల సంస్థ డి.ఎం.ప్రవీణ్, వ్యవసాయ శాఖ,పౌర సరఫరాల శాఖ,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈవిఎం యంత్రాల పనితీరుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈవిఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అపూర్వ చౌహాన్ ప్రిసైడింగ్ అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంఏయల్డి కళాశాలలో ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో అయన పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని, ఎన్నికల సంఘం సూచనల మేరకు అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండి నియమాలను పాటిస్తూ ఎన్నికల సంఘం జారీ చేస్తున్న నూతన నిబంధనల ప్రకారం ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని, పోలింగ్ సందర్భంగా నిర్వహించాల్సిన విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలన్నారు. శిక్షణ పొందిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు తీసుకోవాల్సిన అన్ని జాగ్రత్తల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులు, సిబ్బంది ఎలాంటి పార్టీలకు అభ్యర్థులకు అనుబంధంగా ఉండకూడదని, ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయబడుతున్నందున జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు చేయాల్సిన పనులను చెక్ లిస్ట్ తయారు చేసుకుని, అందుకు అనుగుణంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ నాడు ఉదయం 6:00 గంటలకు మాక్ పోల్ నిర్వహించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధులలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరు ఫారం - 12 అందజేయాలన్నారు. ఈ సందర్భంగా పిఓలకు మాస్టర్ ట్రైనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు , మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేట బూతులెవెల్ ఏజెంట్‌లను ఘన సన్మానం చేసిన వంశీచంద్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌ఆధ్వర్యంలో వివిధ గ్రామాల బూతు లెవెల్ ఏజెంట్ లకు ఓటర్ మార్పింగ్ 100% చేసిన 9 మంది బూతు లెవల్ ఏజెంట్ లు అయిన నరసింహులు,గోపాల్ యాదవ్,సంతోష్ కుమార్,తారా సింగ్ భాస్కర్ నాయక్ వెంకటేష్, వేణుగోపాల్, ఎండి జాంగిర్, కృష్ణ గౌడ్ లను జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో పార్లమెంటు అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిగిలిన ఏజెంట్ లను ఎవరైతే వంద శాతం ఓటర్ మార్పింగ్ పూర్తి చేస్తారో వాళ్లను కూడా సత్కరిస్తామని వంశీ చంద్ రెడ్డి తెలియజేశారు. అన్నివేళలో అందుబాటులో ఉండి త్వరగా వంద శాతం పూర్తి చేసిన బూతు లెవెల్ ఏజెంట్ లకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నీరటి రామచంద్రయ్యను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోవళ్ళ రాజశేఖర్,ప్రవీణ్ రెడ్డి, కొల్లూరు ఎంపిటిసి తులసి రామ్ నాయక్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు నీల్యా నాయక్ ,శివరాములు, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా గాంధీబాలికల విద్యాలయ విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ ప్రారంభం




**మహబూబ్ నగర్ విద్యా విభాగం మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని అన్ని కేజీబీవీల విద్యార్థులకు మహబూబ్నగర్ అర్బన్ కేజీబీవీలో ఎంసెట్ ఉచిత కోచింగ్ క్యాంపును సోమవారం డీఈఓ రవీందర్ ప్రారంభించారు. డిఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని ముఖ్యంగా కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో అత్యుత్తమ బోధన నిర్వహిస్తున్నామని దీనిని సరిగ్గా వినియోగించుకొని విద్యార్థులు అందరూ ఎంసెట్లో మంచి ర్యాంకులు సాధించి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని తెలియజేశారు. విద్యార్థులకు నెల రోజులపాటు నాణ్యమైన భోజనంతోపాటు నాణ్యమైన కోచింగ్ కూడా ఇస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సియంఒ బాలు యాదవ్ బైకాని ఉమ్మడి జిల్లా జెండర్ కోఆర్డినేటర్స్ పద్మ నళిని, శుభలక్ష్మి, సూర్య చైతన్య, ఎఎం ఓ దుంకుడు శ్రీనివాస్, శ్రీకాంత్ ఎస్ ఓ లు శంకరమ్మ, మాధవి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
2 ఏప్రిల్ 2024

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా కోట్ల వెంకటరమణ ఎన్నిక



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి బార్ అసోసియేషన్ నూతన కమిటీ అధ్యక్షునిగా కోట్ల వెంకటరమణ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ న్యాయవాది వి, వెంకటరెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షునితోపాటు నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు, ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షునితోపాటు ఉపాధ్యక్షుడిగా కొ్ట్ర మల్లేష్, జనరల్ సెక్రెటరీగా బి, లక్ష్మణ్ రాజ్, జాయింట్ సెక్రటరీగా కే, అంజనేయులు, ట్రెజరీగా బి, మల్లేష్ యాదవ్, బి, ప్రశాంత్, ప్రెస్ సెక్రటరీగా ఏ, రాంగోపాల్ ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఎస్, భాస్కర్ రెడ్డి, జి, వెంకట్ గౌడ్, జె, లక్ష్మీనారాయణ, జమీల్, వెంకటేష్, నాగరాజ్, నరేందర్ రెడ్డి, నిరంజన్, జయంత్, ప్రశాంత్, శ్రీకాంత్, శ్రీను తదితరులు ఉన్నారు.

## ఘనంగా పదవీ విరమణ మహోత్సవం



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధి లోని గుడిగండ్ల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు కృష్ణయ్య పదవీ విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పదవీ విరమణ చేస్తున్న హెచ్ యం.క్రిష్ణయ్య ను శాలువా కప్పి సత్కరించారు. అనంతరం క్లస్టర్ హెచ్ యం.అనిల్ గౌడ్, తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శేరి క్రిష్ణా రెడ్డి, నర్సింహ, ఉపాధ్యాయులు భీం రెడ్డి, రవీందర్, ఇతర ఉపాధ్యాయ సంఘాల నేతలు, టీచర్లు సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

## ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి



**మక్తల్ మేజర్‌న్యూస్:** 2010కి ముందు నియామకం పొందిన ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ అన్నారు. సోమవారము మక్తల్ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతులకు అనేక అడ్డంకులు సృష్టించడం వల్ల ఎంతోమంది ఉపాధ్యాయులు పదోన్నతులకు నోచుకోకుండా ఉద్యోగ విరమణ చేయడం ఎంతో బాధాకరమని. ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్న ఉపాధ్యాయులను టెట్ రాయమని షరతు విధించడం సబబు కాదు అని ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి టెట్ తో సంబంధం లేకుండా పదోన్నతులు కల్పించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, మక్తల్ మండల అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, రాకేష్, తపస్ మండల నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరికల పర్వం కొనసాగుతోంది. తాజాగా నర్వ మండలం పాతర్ చేడ్ గ్రామం నుంచి వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పది లక్షలకు పెంపు, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందిస్తున్నామని చెప్పారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ జి రవి నాయక్

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** వేసవిలో గ్రామాల్లో,పట్టణాల్లో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని కలెక్టర్ కార్యాలయం నుండి వెబెక్స్ ద్వారా మండల, ,గ్రామ ప్రత్యేక అధికారులు, ఎం..పి..డి..ఓ లు,, మిషన్ భగీరథ ఏ.ఈ.లు, ఎం.పి. ఓ.లు పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ త్రాగునీటి సరఫరా పై మండలం ల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్రాగు నీటి సరఫరాపై పటిష్ట కార్యాచరణ రూపొందిం చాలన్నారు. త్రాగు నీటి సమస్య ఉంటే రిపేర్ లు చేపట్టాలని బోర్లను ఫ్లషింగ్ చేయాలని, మోటార్లను, హ్యాండ్ పంప్స్,మరమ్మతులు చేయాలని, పైపులైన్ల లీకే జీలు సరి చేయాలని ఆదేశించారు. అధికారులు తాగునీటిపై సమన్వయం చేసుకుని పనిచేయాల న్నారు. జిల్లా అధికారులు,మబడల అధికారులు,గ్రామ అధికారులు గ్రామాలు సందర్శించి త్రాగు నీటి సరఫరా పై సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో నీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్రమం తప్పకుండా సరఫరా అయ్యేలా చూడాలన్నారు. నీటికి ఇబ్బందులు ఉన్నచోట రైతుల బోర్లు ,ప్రైవేట్ బోర్ల ద్వారా నీటిని సేకరించి సరఫరా చేయాలన్నారు. గ్రామ మండల స్థాయిలో,ప్రజలకు మహిళా స్వయం సహాయకసంఘాల ద్వారా నీటిని వృధా చేయకుండా, నీటిని పొదుపు చేయడానికి, అవగాహన కల్పించాలని, తెలియజేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ... వేసవి కాలానికి సంబంధించి గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు , గ్రామాల్లో, నల్లా కలెక్షన్స్, మిషన్ భగీరథ పైప్ లైన్, మరియు బోర్ల ను, పరిశీలించాలన్నారు. బోర్లు, పైప్ లైన్, వాల్స్ లను రిపేర్లను శనివారం వరకు త్వరగా పూర్తి చేసి (డి ఎస్ ఆర్) ఆన్ లైన్ లో త్వరగా రిపోర్ట్ చేయాలన్నారు చేయాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీటి సోర్స్ నుండి గ్రామం లోని ఓ హెచ్.ఎస్.అర్ కు త్రాగు నీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందీ లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మండల,గ్రామ ప్రత్యేక అధికారులు మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,ఎం.పి.డి. ఓ.లు, సమన్వయము చేసుకుంటూ త్రాగు నీటి సరఫరా సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో, డి.పి.ఓ వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు.

## బిజెపి మండల నూతన ఇన్చార్జిలను నియమించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బిజెపి జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని రెండు మున్సిపాలిటీలు ఏడు మండలాలకు నూతన మండల ఇన్చార్జిలను సోమవారం నియమించారు. వనపర్తి మున్సిపాలిటీ, బి.శ్రీశైలం, ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వనపర్తి రూరల్ మండలం పెద్దిరాజు జిల్లా అధికార ప్రతినిధి%డ% జిల్లా మీడియా ఇన్చార్జి, పెబ్బేరు మున్సిపాలిటీ సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెబ్బేర్ రూరల్ మండలం అక్కల రామన్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీరంగాపూర్ మండలం సీతారాములు జిల్లా ఉపాధ్యక్షులు, ఖిల్లా ఘనపూర్ మండలం డి.నారాయణ జిల్లా అధ్యక్షులు, సహ ఇంచార్జ్, కదిరే మధు యువ మోర్చా మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పెద్దమందడి మండలం చిత్తారి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి. గోపాల్ పేట మండలం ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, రేవల్లి మండలం శ్రీనివాస్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ లను నియమించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా మండల ఇన్చార్జిలుగా నియమితులైన నాయకులందరూ వెంటనే వారికి కేటాయించిన మండలాల అధ్యక్షులతో సమన్వయం చేసుకుంటూ పోలింగ్ బూత్ కమిటీల పరిశీలన ప్రారంభించాలని, రాబోయే పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా క్రియాశీలకంగా లేని బూత్ అధ్యక్షుడు, కార్యవర్గాలను వెంటనే మార్చాలని, బూత్ లెవల్ ఏజెంట్ నియామక ప్రక్రియ ప్రారంభించాలని ప్రతి పోలింగ్ బూత్‌లో కూడా రానున్న 41 రోజులకు కార్యక్రమ రూపకల్పన చేసుకుని జాతీయ పార్టీ ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి పంపించిన జాబితాతో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను కలుసుకునే లాభార్థి సంపర్క అభియాన్ ప్రారంభించాలని తద్వారా ఇన్చార్జిలుగా నియమితులైన మండల ఇన్చార్జులు వారి మండలాలలో భారతీయ జనతా పార్టీకి మెజారిటీ వచ్చే దిశగా కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయుని సేవలు మరువలేనివి : ఎం.ఈ.ఓ. శంకర్ నాయక్



**వెల్దండ న్యూస్ :** ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని, 14 సంవత్సరాలు వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన తలారి వెంకటయ్య సేవలు తన పని చేస్తున్న పాఠశాలకే గుర్తింపు వచ్చే విధంగా నిరంతర శ్రమజీవి అని మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పెద్దాపూర్ పాఠశాలలో తలారి వెంకటయ్య శాంత పదవి విరమణ వీడ్కోలు సన్మాన సభకు ఎంఈఓ శంకర్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రుడు సభ అధ్యక్షత ఎంఈఓ శంకర్ నాయక్, పాఠశాల హెచ్ఎం చంద్రులు మాట్లాడుతూ వెంకటయ్య ఉపాధ్యాయుడు పని చేసిన పాఠశాలకే గుర్తింపు తేవడంతోపాటు అనేకమంది ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలిచారన్నారు. అదేవిధంగా పాఠశాల అభ్యున్నతికి తన వంతుగా పదివేల రూపాయల చెక్కును అందిస్తున్నారని హెచ్ఎం చంద్రుడు ఎంఈఓ శంకర్ నాయక్ లకు అందజేశారు విద్యార్థులు తమ ఆటపాటలతో పదవి విరమణ వీడ్కోలు సమావేశంలో అలరింప చేశారు. పదవి విరమణ వీడుకోలు సన్మాన సభ కార్యక్రమానికి వెల్దండ కామా కల్వకుర్తి మండలాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రిటైర్ ప్రధానోపాధ్యాయులు వనజ ,జహంగీర్ ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు చిన్నయ్య రాజేందర్ నాగభూషణం, వెంకట్ రెడ్డి జైపాల్ రెడ్డి లతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు



**నర్వ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నర్వ మండలంలోని లక్కర్ దొడ్డి గ్రామంలో ప్రజలకు సామాజిక అంశాలు అయినా మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, సైబర్ నేరాలు, పోలీస్ చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల ఉపయోగాలు మొదలగు విషయాల పై పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నర్వ హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు మాట్లాడుతూ. ప్రస్తుతము ఎక్కడో ఒకదగ్గర దొంగతనాలు జరుగుతున్నందువల్ల ప్రతి గ్రామంలో ప్రజలు కలిసికట్టుగాఉండి దొంగతనాల నివారణ కొరకు, అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని మరియు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎవరిపైన అన్న అనుమానం ఉంటే వెంటనే పోలీసు డయల్ 100 సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. అలాగే గ్రామాలలో యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల అనారోగ్యానికి గురై ఆస్పత్రుల పాలవుతారని మరియు ఆర్థికంగా నష్టపోతారని ప్రజలకు సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ గుర్తుంచుకోని సమాచారం ఇవ్వాలని మరియు తోటి మిత్రులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని ప్రజలకు సూచించారు. అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కళాబృందం పోలీసులు పాటల ద్వారా మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నర్వ కానిస్టేబుల్ సతీష్, పోలీస్ కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్, గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ఉత్సవాలలో పాల్గొన్న ఎంపి మన్నే శ్రీనివాస్ రెడ్డి





**నవాబ్ పేట :** మండల పరిధిలోని దయాపంతులపల్లి గ్రామ ప్రజలు బొడ్రాయి ఉత్సవాలు గ్రామ దేవతల విగ్రహ పున:ప్రతిష్ఠా మహోత్సవాల్లో ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి హాజరై హనుమాన్ దెలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు దైవ భక్తి , ఆద్యాత్మిక చింతనతో ఉండాలని సూచించారు. ఆలయ అభివృద్ధి కోసం కృషి చేసిన గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి పీఏసీఎస్ అధ్యక్షుడు మాడెమోని నర్సిములు లక్ష్మయ్య వైస్ ఎంపీపీ సంతోష్ రెడ్డి నాగిరెడ్డి ప్రతాప్ సర్పంచ్ లు గోపాల్ గౌడ్ గండు లలితమ్మ చెన్నయ్య యాదయ్య యాదవ్ కృష్ణ గౌడ్ మధుసూదన్ రెడ్డి సంజీవరెడ్డి కుమార్ పాశం కృష్ణయ్య గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ సందర్భంగా ఐజ ఎంబి బేతేల్ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో బండ్ల మండల గిరిక



**ఐజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో ఎం బి బెతెల్ చర్చ్ ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా మండల స్థాయి 5 బండ్ల గిరికల బండ్ల పోటీలను ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. పోటీలను ఎంపీ చర్చ్ ఫాదర్ రెవరెండ్ సీమోను ప్రారంభించారు. మొదటి బహుమతి దాత మీసేవ హనుమన్న, 20000 రెండవ బహుమతి నాలుగో వార్డ్ కౌన్సిలర్ గజ్జి నాగమ్మ, 15000, మూడో బహుమతి గిత్తల దేవరాజు 10000, నాలుగో బహుమతి ఎంబిబిఎల్ సంఘం 8000, అయిదవ బహువ ుతి 15 వార్డు కౌన్సిలర్ గోరంట్ల రాణమ్మ 6000 ఇచ్చారు. బండ్ల గిరక పోటీల్లో మొదటి సాధించిన వారు ఏ శాసనం సన్నాఫ్ బడదల మాణి క్యం, రెండవ బహుమతి సాధించినవారు గొల్ల వెంకటేష్ సన్నాఫ్ గొల్ల భీమరా యుడు, మూడ బహుమతి సాధించిన వారు దుబ్బ జమ్మన్న గారి విజయ్ సన్నాఫ్ గుండన్న, నాలుగో బహుమతి సాధించినవారు, బోయ మహేష్, ఐద వ బహుమతి సాధించినవారు తెలుగు రాకేష్ సన్నాఫ్ గోపాల్, ప్రైజ్ మనీ దాతలు బహుమతులను అందించారు.

## జిల్లాపారామెడికల్‌ఆఫీసర్ సుడిగాలి పర్యటన



**వడ్డేపల్లి రాజోలి మేజర్ న్యూస్ :** మండలంలో జిల్లా పారా మెడికల్ ఆఫీసర్ మల్లికార్జున సోమవారం సుడి గాలి పర్యటన చేశారు. లెప్రసి సర్వేలో భాగంగా ఏఎన్ఎమ్ లు, ఆశాకార్యకర్తలు ఇచ్చిన లెప్రసీ సర్వే రిపోర్ట్ ఆధారంగా రాజోలి మండలంలో పచ్చర్ల, మాన్ దొడ్డి, నస నూర్, చిన్న ధన్ వాడ, తుమ్మిళ్ల, అశోక్ నగర్, పెద్ద తాండ్ర పాడ్, చింతల క్యాంప్, ముండ్లదిన్నే, రాజోలితదితర గ్రామాలలోనీ అనుమా నిత కుష్ఠ వ్యాధి గల వారి ఇళ్ల దగ్గరికి వెళ్ళి వారి శరీరంలో ఉన్న మచ్చలను, మొద్దు బారిన మచ్చలు, స్పర్శలేని మచ్చలు, రాగిమచ్చలు, తదితరమచ్చలనుగుర్తించి అలాం టి మచ్చలు ఉన్న వారికీ లెప్రసి మందులను పంపిణీ చేశారు. రాజోలి లెప్రసీ నోడల్ పర్సన్ రంజిత్ కుమార్,జయప్రకాశ్, ఆశా కార్యకర్తలు పాల్గోన్నారు.

## తెలంగాణ మహిళా సాహిత్య సంస్కృతిక ఆధ్వర్యంలో 5న ఉగాది కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకుని తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5న ఉగాది కవి సమ్మేళనం నిర్వహించనున్నామని ఆ సంస్థ అధ్యక్ష ,కార్యదర్శులు రావూరి వనజ, జి. శాంతారెడ్డి సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉదయం 10 గంటలకు జిల్లాకేంద్రం లోని భారత్ స్కాట్స్ బిల్డింగ్ లో నిర్వహించే కార్యక్రమానికి ప్రముఖ కవి,జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు,ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి సభాధ్యక్షత జరుగుతుందని తెలిపారు. ముఖ్య అతిథిగా జెడ్పి ఛైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, విశిష్ట అతిథిగా వి.మనోహర్ రెడ్డి,గౌరవ అతిథులుగా విజయ కుమార్ గారు, విశ్రాంత జిల్లా విద్యా శాఖాధికారి,ప్రముఖ కవి పొద్దు టూరి ఎల్లారెడ్డి గారు,కాళోజీ అవార్డ్ గ్రహీత కోట్ల వేంకటేశ్వర్ రెడ్డి హాజరవుతారని తెలిపారు.,కవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## 6న కవి సమ్మేళనం

**పాలమూరు మేజర్ న్యూస్ :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని ఈనెల 6వ తేదీ సాయంత్రం 4గంటలకు వాగ్దేవి జూనియర్ కళాశాలలో తెలంగాణ సాహితీ ఆధ్వర్యంలో ఉగాది కవి సమ్మేళనం నిర్వహిం చబడునని ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఖాజామైనోద్దీన్, కొప్పోలు యాదయ్య సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి సభాధ్యక్షు లుగా టి.భాస్కరయ్య, ముఖ్యఅతిథిగా డా.నాయి కంటి నరసింహశర్మ, ఆత్మీ యఅతిథిగా విజేత వెంకట్ రెడ్డి, కవి సమ్మేళనం నిర్వహణ వహీద్ ఖాన్, ఆహ్వానం ఆర్.ప్రమోద్‌కుమార్, సమన్వయం కొప్పోలు యాదయ్య చేయను న్నారని పేర్కొన్నారు. కవి మిత్రులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కవితా గానం చేసి విజయవంతం చేయవలసిందిగా కోరారు.పాల్గొన్న కవి మిత్రులం దరికీ ప్రశంసా పత్రము,శాలువాతోసత్కారం చేయబడునని వారు పేర్కొన్నారు.

## టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్‌గా ఎన్నిక పట్ల హర్షం

**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్రప్రభుత్వం టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్‌గా సామ రామ్మోహన్ రెడ్డిని ఎంపిక చేయడం పట్ల వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్‌టిఐ చైర్మన్ కొంకి రమేష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ కు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకై కార్యకర్తలు మరింత కృషి చేయాలని కష్టపడి పని చేసిన వారికి పార్టీలో తగిన ప్రాధాన్యత ఇవ్వడంలో సీఎం రేవంత్ రెడ్డి పై నమ్మకం విశ్వాసం ఉందన్నారు.

# సీఎం సొంత జిల్లాలో.. రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

- కోయిల్ కొండలో ఆగని ఇసుక అక్రమ దందా
- లింగల్చేడు వాగు నుంచి కోయిల్ కొండ, మహబూబ్ నగర్, నారాయణపేటకు అక్రమ రవాణా
- రాత్రి నుంచి దర్జాగా ఇసుక కొడుతున్న.... పట్టించుకోని పోలీసులు, రెవిన్యూ, మైనింగ్ అధికారులు
- సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఇసుక మాఫియా రెచ్చిపోతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని సామాజిక కార్యకర్త, నేనుసైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న పట్టించుకునే వారే లేరని ఆయన విమర్శించారు. మహబూబ్నగర్ జిల్లా కోయిలకొండ మండలం లింగల్చేడు వాగు నుండి గత రెండు నెలలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇసుక మాఫియా అని కట్టడి చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రవీణ్ పేర్కొన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇసుక రవాణా అరికట్టాలని, ఇసుక మాఫియా అని కట్టడి చేయాలని, ఇసుక అందుబాటులోకి తేవాలని కొత్త పాలసీలు తీసుకొస్తుంటే.... ఆయన సొంత జిల్లాలో మాత్రం ఇసుక అక్రమ రవాణా కొనసాగుతూనే ఉందని ఆయన విమర్శించారు. కోయిలకొండ మండలంలో కోట్లాది రూపాయలు ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న స్థానిక పోలీసులు, రెవిన్యూ సిబ్బంది, మైనింగ్ శాఖ అధికారులు మాత్రం నిమ్మకునీరెట్లుగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఇసుక మాఫియా ఇచ్చే లంచాలకు అలవాటు పడి ఇసుక అక్రమ రవాణాకు సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

●రెండు నెలలుగా.... ఇదే తంతు... మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ మండలం లింగల్చేడు వాగులు నుండి గత రెండు నెలలుగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్న, స్థానిక పోలీసులు, రెవెన్యూ సిబ్బంది, మైనింగ్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టమని ప్రవీణ్ విమర్శించారు. ఇసుక మాఫియా ఇచ్చే లంచాలకు అలవాటు పడ్డ కొందరు అధికారులు ఏదేచ్చగా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న, చూసిచూడనట్టు వివరిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫిబ్రవరి మాసంలో 23వ తేదీన 29వ తేదీన రెండుసార్లు దాదాపు 60 నుంచి 70 భారత్ బెంజ్ లతో ఇసుక అక్రమ రవాణా చేశారని, ఈ విషయాన్ని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తాను ఫిర్యాదు చేసినట్లు ప్రవీణ్ తెలిపారు. అంతేకాకుండా గత నెల మార్చి రెండవ తేదీన, 26వ తేదీన ఇదే ఇసుక మాఫియా దాదాపు 45 నుంచి 60 70 వాహనాలను ఇసుకను అక్రమ రవాణా చేసిందని ఆయన తెలిపారు. తాము ఫిర్యాదు చేసిన నేపథ్యంలోని గత నెల మార్చి 26న మహబూబ్నగర్ డిఎస్పి, రూరల్ సీఐ ఇతర ఎస్ఐ లతోపాటు కోయిలకొండ రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు లింగల్చేడు వాగు నుండి ఇసుకను డంప్ చేసిన ప్రాంతానికి వెళ్లి సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఇదిలా ఉంటే ఆ అధికారులు సీజ్ చేసిన ఇసుకడంపుని ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం 8 నుంచి 9 గంటల వరకు దాదాపు 45 నుంచి 60 భారత్ బెంజ్ ల తో లింగల్చేడు వాగు నుండి కోయిలకొండ మహబూబ్నగర్ నారాయణపేటకు ఇసుక మాఫియా ఇసుక నా క్రమంగా తరలించిందని ఆయన తెలిపారు. ఒక్కో భారత్ బెంచ్ కనీసం మూడు నుంచి 6 ట్రిప్పులు ఇసుకను అక్రమంగా తరలించగా దాదాపు కోటి 8 లక్షల నుండి రెండు కోట్ల వరకు విలువైన ఇసుకను ఇసుక మాఫియా అక్రమ రవాణా చేసి కోట్లు దండుకుందని ప్రవీణ్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కొన్ని భారత్ బెంజ్ ల యొక్క ఫోటోలను మీడియా సమావేశంలో ప్రదర్శించారు.

●కలెక్టర్కు ఎస్పీలకు ఫిర్యాదు...కోయిలకొండ మండలం లింగల్చేడ్ నుండి ఇసుక క్రమ రవాణా చేస్తున్న ఇప్పటివరకు ఇసుక మాఫీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సోమవారం ఫిర్యాదు చేసినట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. వెంటనే స్పందించి ఇసుక మాఫియా పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరినట్లు తెలిపారు. పేట ఇసుక మాఫియాతో.... ఎలాంటి సంబంధం లేదు...ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గత రెండు నెలలుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోని నారాయణపేట నియోజకవర్గం కోయిలకొండ మండలం లింగల్చేడ్ పెద్దవాగు నుండి ఇసుక అక్రమ రవాణాకు నాకు సంబంధం లేదని....పేట ఇసుక మాఫియా తో తనకి ఎలాంటి సంబంధం లేదని నారాయణపేట ఎమ్మెల్యే పర్నికా రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయమై నేను సైతం ఎమ్మెల్యే వర్ణిక రెడ్డి వ్యక్తిగత కార్యదర్శికి మాధవరెడ్డికి ఫోన్ చేసి వివరణ కోరగా, ఎమ్మెల్యే కుటుంబ కార్యక్రమాల్లో ఉన్నారని, ఎమ్మెల్యే వివరణ తీసుకొని తెలియజేస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యే వివరణ కోరగా తనకు ఇసుక మాఫియా కు లింగంపేట్ అక్రమ రవాణాకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే స్పష్టం చేసినట్లు మాధవరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వర్ణిక రెడ్డికి ఇసుక మాఫియా తో సంబంధం లేకుంటే..... ఎవరి అండదండలతోటి ఇసుక మాఫియా గత రెండు నెలలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తుందో, విచారణ జరిపించాలని దిడ్డి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

●ఇసుక అక్రమ రవాణా ను....అడ్డుకుంటాం... నారాయణపేట జిల్లా కోయిల్ కొండ మండలంలో ఇసుక మాఫియా మళ్లీ, మళ్ళీ రెచ్చిపోతున్న....అడ్డుకోవాల్సిన పోలీస్, మైనింగ్, రెవిన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా, తాపీగా చోద్యం చూస్తున్నారని, గతంలో ఇసుక మాఫియాకు స్థానిక పోలీసులు, రెవిన్యూ కొమ్ముకాస్తున్నార సామాజిక కార్యకర్త దిడ్డి ప్రవీణ్ కుమార్. ఇసుక మాఫియాపై వాల్టా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టును ఆశ్రయిస్తామని సామాజిక కార్యకర్త, "నేనుసైతం" స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు దిడ్డి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## జాతీయస్థాయి బయోఫెస్ట్ కార్యాశాలలో రంగోలి పోటీల నిర్వహణ



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో లైఫ్ సైన్సెస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయస్థాయి బయోపెస్ట్ కార్యాశాల సోమవారం రంగోలి కాంపిటీషన్లో వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. జీవ వైవిధ్య సంరక్షణపై వివిధ కళాశాల విద్యార్థులు మాట్లాడడం జరిగింది. కె.సౌమ్య బీజడ్సీ ద్వితీయ సంవత్సరం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల మాట్లాడుతూ, జీవ వైవిధ్య విధ్వ%శీ%సం భారీ ఎత్తున జరుగుతుంది. ఈ విధ్వంసం నుంచే మనం సరైన పాఠాల్ని నేర్చుకుంటే మరి ఆలస్యం కాకముందే పునర్నిర్మాణం చేయగలం, మనం చేయలేకపోయినా ప్రకృతి ఆ పని చేస్తుందన్న పూర్తి ఆశాభావం నాకుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఏదో ఒక రోజు కుప్పకూలిపోవచ్చు కానీ ప్రజలకు ఉన్న ఓర్పు నేర్పు ఎన్నటికీ అంతరించవు సమాజాన్ని స్థానిక, ఆర్థిక వ్యవస్థలను, మనిషి ఆశలను మనం పునర్ నిర్మించే దిశగా అడుగులు వేద్దాం అంటూ మాట్లాడింది. ఎం. దివ్య బీకాం తృతీయ సంవత్సరం ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల మాట్లాడుతూ, జనాభాతో ఇక్కట్లు అనేవి 10 వేల ఏండ్ల కిందట ప్రపంచ జనాభా 40 లక్షలకు మించి లేదు 1990 ల నాటికి భూమి ఏటా తొమ్మిది కోట్ల మందికి అదనంగా అవసరాలు తీర్చాల్సిన పరిస్థితి ఏర్పడింది ఈ సంఖ్య 2500 ఏళ్ల కిందట భూమి మీద ఉన్న మొత్తం జనాభా కావడం గమనహర్హం పెరిగిన జనాభాను ఆహారం, ఆవాసం, దుస్తులు అందించేందుకు మరింత ఎక్కువగా పర్యావరణ వ్యవస్థలు ధ్వంసం అయ్యాయి ప్రపంచ జనాభా 2100 కల్లా వెయ్యి కోట్లకు చేరువచ్చని అంచనా వేస్తే ఆ మేరకు ఆహారం ఉత్పత్తి చేయడానికి మరింత ఎక్కువగా అడవులను నరికి వేయాల్సి వస్తుంది అంటూ మాట్లాడింది. ఈరోజు నిర్వహించిన జాతీయస్థాయి బయోపెస్ట్ కార్యాశాలను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయ్ కుమార్ మాట్లాడుతూ ,మానవజాతి అంతరించకుండా ఉండాలంటే ప్రకృతిపై మన ఆలోచన విధానాన్ని సమూలంగా మార్చుకోవాల్సిందే ఈ ప్రపంచం యావత్తు రేపే విచ్చినమైపోతుందని తెలిసినా కూడా లేని వాళ్ళ ఓ చెట్టు నాటకుండా ఉండను అనే నినాదంతో మీరంతా ప్రతి ఒక్కరు జీవవైద్య సంరక్షణకై అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రంగోలి కాంపిటీషన్ లో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని గెలుపొందిన విద్యార్థులు ప్రథమ బహుమతి ఎల్. నందిని కె. సౌమ్య ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ద్వితీయ బహుమతి వై. మనీషా డి. జోతి ఎంఎస్ డిగ్రీ కళాశాల తృతీయ బహుమతి ఎ. అర్చన ఆర్. అరుణ వాసవి డిగ్రీ కళాశాల కు చెందిన విద్యార్థులందరికీ కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి బయోఫెస్ట్ కార్యాశాల కన్వీనర్ అమీనా ముంతాజ్ జహాన్, వైస్ ప్రిన్సిపల్ శ్రీపాద గంగాధర్, లైఫ్ సైన్సెస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతిలేని కోచింగ్ సెంటర్ లపై చర్యలకు ఎ ఐ ఎస్ ఎఫ్ డిమాండ్

**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నడుస్తున్న టెట్, డీఎస్సీ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజు సోమవారం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్లను నిర్వహించి వేల రూపాయలు తీసుకొని కోచింగ్ సెంటర్లు నడుపుతున్నారు. సి.రాజు మాట్లాడుతూ, కోచింగ్ సెంటర్లు నడపడానికి ఎలాంటి అనుమతులు లేకున్నా కొంతమంది రాజకీయ నాయకుల సపోర్టుతో నడుపుతున్నారని ఆరోపించారు .విద్యార్థులకు తాగడానికి నీళ్లు, టాయిలెట్స్ ,ఇరుకు గదిలో కోచింగ్ లో నడుపుతున్నారని అన్నారు.కోచింగ్ సెంటర్లో తక్షణమే మౌలిక వసతులు కల్పించాలన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలన్నారు .డి ఈ ఓ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వాయిదా

**నారాయణపేట టౌన్ మేజర్‌న్యూస్:** నేడు జరగాల్సిన మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ వాయిదా వేయాలంటూ కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చిన ఈసీ ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కౌంటింగ్ చేయవద్దంటూ ఆదేశాలు ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వాయిదా వేసినట్లు ఈసి తెలిపింది. తిరిగి జూన్ 2న ఎన్నికల కౌంటింగ్ పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ పూర్తిన తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ చేసుకోవాలంటూ ఆదేశాలు జారీచేసింది.

## బీరప్ప బండారు ఉత్సవాల్లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, వంశీచంద్ రెడ్డి



**మక్తల్,మేజర్ న్యూస్** కుర్వ కులస్తుల ఆధ్వర్యంలో బీరప్ప బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పెద్ద జట్రం, కాట్రేవ్ పల్లి గ్రామాల్లో బీరప్ప బండారు ఉత్సవాలకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి పెద్ద జట్రంలో బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. పెద్దఎత్తున కురుమకులస్తులు బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. బీరప్పతోపాటు..అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆ తర్వాత కుటుంబసభ్యులందరూ ఒకరిపై మరొకరు బండారు చల్లుకున్నారు. జెడ్పి చైర్ పర్సన్ కే. వనజ ఆంజనేయులు గౌడ్ పాల్గొని బీరప్ప దేవరను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. కుర్వ కులస్తులపై బండారు చల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పూజారి,కాంగ్రెస్ నాయకులు కె.ఆంజనేయులు గౌడ్, బి.గణేష్ కుమార్, బోయ రవికుమార్, వాకిటి శీను ,కావలి తయప్పా, సూర్య ప్రకాష్ రెడ్డి, ఆత్మకూరు గంగాధర్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ,దాసరి చెన్నప్ప ,తెలుగు రవి,కుర్వ సంఘం నాయకులు నాయకడు లింగప్ప , గడ్డం నరసప్ప ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి జెడ్పి చైర్ పర్సన్ వనజ ఆంజనేయులు గౌడ్ లను ఉరవకులస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## వనపర్తి మండల ఇన్చార్జిగా పెద్దిరాజు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రెండు మున్సిపాలిటీలకు ఏడు మండలాలకు మండల ఇన్చార్జిలను ప్రకటించిన జాబితాలో వనపర్తి రూరల్ మండలం ఇంచార్జిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజును నియమించడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షునిగా డి.నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల ఇన్చార్జిగా నియమితులైన పెద్దిరాజు మాట్లాడుతూ వనపర్తి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి, బిజెపి ప్రధాన కార్యదర్శి, రెండు పర్యాయాలు మండల అధ్యక్షునిగా ప్రస్తుతం జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్న నా సేవలను గుర్తించి వనపర్తి రూరల్ మండలం ఇన్చార్జిగా నియమించిన జిల్లా అధ్యక్షులు డి.నారాయణకు, రాష్ట్ర, జిల్లా నాయకులకు ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానని, మండల ఇన్చార్జిగా మండల అధ్యక్షులు, మండలంలోని సీనియర్ నాయకులను సమన్వయం చేసుకుంటూ జిల్లా, రాష్ట్ర పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను విజయవంతం చేస్తూ వనపర్తి రూరల్ మండలంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ సమస్యల సాధనకై కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న యెన్నం, చల్లా



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని, హన్మాన్ పుర యూనిక్ ఫంక్షన్ హాల్ లో షేక్ ఉమర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ ఫయాజ్, సి రాఘవేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, నసీర్ మున్నాబ్, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలతో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు - మళ్లీ బిజెపి అధికారం

- కాంగ్రెస్ పీఎం అభ్యర్థి ఎవరు..? - కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో బిజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి మిడ్జిల్ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంతో పాటు బూత్ స్థాయిలో పార్టీ పటిష్టపరిచి శక్తి కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ఉపయోగపడే అంశాలపై ప్రధానంగా సమావేశంలో చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి మోడీ పరిపాలన తీరు ప్రజలకు పూర్తిస్థాయిలో మొత్తం అయ్యేలా బిజెపి కార్యకర్తలు గ్రామాల్లో పని చేయాలని వారు కార్యకర్తలకు సూచించారు. వచ్చే నెల రోజులు చాలా కీలకమైనవని ప్రత్యర్థి పార్టీలకు ఎలాంటి అవకాశం ఇవ్వవద్దని వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు ఇన్నాళ్లు తనను దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పుకున్న ముఖ్యమంత్రి ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల సందర్భంగా కొత్తరాగం అందుకున్నారన్నారు సొంత జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే ఆ ఓటమిని సాగుగా చూసి తనను రాష్ట్రవ్యాప్తంగా టార్గెట్ చేస్తారని సెంటిమెంట్ రాజేసె ప్రయత్నం చేస్తున్నారన్నారు. పాలమూరులో కాంగ్రెస్ ఓడితే సీఎం రేవంత్ ముఖ్యమంత్రి పదవి ఉడుతుందని ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు తెచ్చింది డీకే అరుణ అని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన మీకు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ గెలిస్తే రాహుల్ ప్రధాని అవుతారట అని మరి కాంగ్రెస్ హోర్డింగ్ లలో రాహుల్ ఫోటో కార్గే ఫోటో ఎందుకు పెట్టలేదో చెప్పాలని కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థిని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీకి ప్రధాన మంత్రి అభ్యర్థి లేరని ఎద్దేవా చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బిఆర్ఎస్ కార్యకర్తలు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ఆధ్వర్యంలో బిజెపిలో చేరారు వారికి కాండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ బిజెపి మండల అధ్యక్షులు కావలి నరేందర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి వైస్ ఎంపీపీ తిరుపతమ్మ పిఎసిఎస్ డైరెక్టర్ పోల శ్రీధర్ నాయకులు త్రిపుర సుందరి దేవి. సాహితీ. జనార్దన్ రెడ్డి మామిడి భాస్కర్. లక్ష్మారెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. ఆయా గ్రామాల నుండి విచ్చేసిన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డికె అరుణ క్షమాపణ చెప్పాలి

- ప్రకృతి వికటించి జరిగే తప్పిదాలను ఎమ్మెల్యే రాజకీయం చేయడం తగదు

- విలేకరుల సమావేశంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జీ సరిత



**గద్వాల మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిజెపి జాతీయ నాయకురాలు డికె అరుణ చేసిన అనుచిత వాక్యాలు ఖండిస్తూ జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కౌన్సిలర్లతో కలిసి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అత్త,అల్లుడిపై నిప్పులు చెరిగిన సరితమ్మ... అసెంబ్లీ ఎన్నికలలో బిసి అభ్యర్థులకు మోసం చేసి గద్వాలలో తెరాసకు డికె అరుణ ఓట్లు వేయించకపోతే అల్లుడెలా గెలుస్తాడని,జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ నిలబెట్టిన బిజెపి అభ్యర్థికి గద్వాలలో 7వేల ఓట్లు తెప్పించుకుని వాల్మీకి కులస్తులను మోసం చేసిన విషయం వాస్తవం కాదని ప్రమాణం చేసి జములమ్మ గుడి మెట్లు ఎక్కి చెపుతారా లేక బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం ఎక్కి చెప్పుతారో డికె.అరుణమ్మ చెప్పాలని సరితమ్మ సవాలు విసిరారు. బిజెపి అధిష్టానం ఆలోచించాలన్నారు,ఇన్ని రోజులు ఎమ్మెల్యే కు రైతులు గుర్తుకు రాలేదా..? ప్రకృతి వికటించి జరిగే తప్పిదాలకు ఎమ్మెల్యే రాజకీయాలు చేయడం తగదని.ఎదైన ఉంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా సలహాలు సూచనలు చేస్తే బాగుంటుందని, తమ ఓటమికి ప్రతీకారంగా అరుణమ్మ మహబూబ్‌నగర్ పార్లమెంటులో ఓటమికి ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్దమన్నారు. విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ బాబు,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇసాక్,కౌన్సిలర్లు మహేష్,శ్రీమన్నారాయణ, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్,నాగ శంకర్,రంజిత్, జమ్మిచేడు సురేష్,రాంచందర్,షాష,కుమారి నారాయణ, జమల్,మోహిన్,మాజీ సర్పంచ్ చిన్నపాడు ఆంజనేయులు, నందిన్నె వెంకటేశ్, రాఘవేంద్ర, కుమారి ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

## ఈవీఎం, వీవీ ప్యాడ్లపై శిక్షణ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి బిఈడి కళాశాలలో సోమవారం పీవో, ఏపీఓలకు మొదటి ట్రైనింగ్ కార్యక్రమం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు, ఎన్నికల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు, ఈవీఎం , వీవీ ప్యాడ్ లతో పాటు, ఏఎల్ఎంటి, డిఎల్ఎంటి లు ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణకు హాజరైన వారి నుండి ఫామ్ 12 ను పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కోసం తీసుకోవడం జరిగిందని ఆర్డీవో శ్రీను నాయక్ తెలిపారు. కార్యక్రమంలో ఎలక్షన్ ట్రైనర్స్, పిఓ, ఏపీవోలు తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903